సీఎం సహాయనిధితో ఆర్థిక భరోసా

● బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చి 28: నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ ఇందిరా నగర్‌కు చెందిన అల్లుకటూర్ ముత్తుస్వామి (58) ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యేను ఆశ్రయించారు. వారి ఆర్థిక, ఆరోగ్య పరిస్థితిపై చలించిన ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ నుంచి రెండు లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. శనివారం పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు ఆర్థిక భద్రత, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని అన్నారు. కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు ఎర్వ సాయికిరణ్, ఇమ్రాన్ బేగ్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి సీఎం సహా నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కూకట్‌పల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సీనియర్ సిటిజన్ నూతన కమిటీకి ఎమ్మెల్యే అభినందనలు

సీనియర్ సిటిజన్స్ సేవలు అభినందనీయం..

సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎస్.నరసింహారెడ్డి, సలహాదారులు జి.బల్వంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్.మురళీ గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగంగౌడ్, ఉపాధ్యక్షులు ఎన్.నాగేష్, సమీక కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో...

కేపీహెచ్‌బీకాలనీ: కష్ట కాలంలో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 28 మందికి రూ.12,21,500 ల సిఆర్ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్యశాల చేరిన పేదలకు కష్ట కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ఉన్నారు.

సుందరీకరణపై హైడ్రా కమిషనర్‌కు వినతి

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు అందజేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 28: కూకట్‌పల్లి డివిజన్లోని నల్లచెరువును అభివృద్ధి చేస్తున్నారా లేదా అన్న విషయంపై స్పష్టత ఇవ్వాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కోరారు. శుక్రవారం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కార్పొరేటర్ జూపల్లి కలిశారు. చెరువు అభివృద్ధి పనుల వివరాలను తెలపాలని వినతిపత్రాన్ని అందించారు. కార్పొరేటర్ మాట్లాడు సుందరికరణ పేరుతో చెరువు నీటిని తొలగించారనీ, దీంతో సమీప కాలనీల్లో భూగర్భ నీటిమట్టాలు పూర్తిగా తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అధికారులను వివరణ కోరినా స్పందనలేదన్నారు. చెరువులో నిర్మిస్తున్న బతుకమ్మ కుంట పరిస్థితి ఏమిటని.. పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో తెలపాలన్నారు. పేరుకుపోయిన పూడికను వెంటనే తొలగించాలని వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలోగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

బాలానగర్, మార్చి 28: కూకట్‌పల్లి డిపో పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం శనివారం (నేడు) డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కూకట్‌పల్లి డిపో మేనేజర్ డి.హరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు సమస్యలు సలహాలు తెలియజేయడం కోసం మధ్యాహ్నం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు 99 59 22 6151 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన సూచించారు.

ప్రణీత్ గ్రూప్ ఎండీకి పరామర్శ

ప్రణీత్ గ్రూప్ ఎండీ నరేంద్ర మాతృమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 28: ప్రణీత్ గ్రూప్ ఎండీ నరేంద్రను కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ పరామర్శించారు. ఇటీవల నరేంద్ర తల్లి కన్నుమూశారు. కాగా శుక్రవారం వారి నివాసానికి మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కృష్ణారావు ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్, శంభీపూర్ రాజు వెళ్లి నరేంద్ర కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా నరేంద్ర తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బహుళ సంస్కృతిని కాపాడుకోవాలి


ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న హెచ్‌సీయూ అధ్యాపక బృందం

కొండాపూర్, మార్చి 28: విభిన్న సంస్కృతుల కలయికతో దేశం బహుళ సాంస్కృతిక కేంద్రంగా కొనసాగుతుందని, వివిధ ప్రాంతీయ ఉత్సవాల ద్వారా కాపాడుకోవాలని హెచ్‌సీయూ మానవీయ శాస్త్రాల విభాగాధిపతి ఆచార్య ఎంటీ అన్సారి అన్నారు. శుక్రవారం తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలను నిర్వహించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆచార్య తెలుగు ఉగాది ఉత్సవాల పండుగ విశేషాలను తెలిపారు. తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించారు. రాములు మాట్లాడుతూ తెలుగు ఉగాది ప్రకృతి పండుగగా వర్ణించారు. తెలుగు శాఖపూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్యులు ఎం.గోనానాయక్, డి.విజయలక్ష్మి, పి.వారిజారాణి, త్రివేణి వంగరి, భూక్య తిరుపతి, బి.భుజంగరెడ్డి, పి.విజయ్‌కుమార్, బాశెట్టి లత, థియేటర్ ఆర్ట్స్ శాఖ ఆచార్య అనురాధ, ఆంగ్ల శాఖ అధ్యక్షులు ఆచార్య ఎం.మురళీమనోహర్, తులనాత్మక అధ్యయన శాఖాధ్యక్షులు ఆచార్య జె.భీమయ్య, సంస్కృత శాఖ ప్రతినిధి వేదనిధి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

బీఆర్ఎస్ నాయకులు వివరిస్తున్న సమస్యలను పరిశీలిస్తున్న శంభీపూర్ కృష్ణ

దుండిగల్, మార్చి 28: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నాయకుడు, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లోని పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల వాసులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు ఆయనకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన శంభీపూర్ కృష్ణ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

మహిళ హత్య కేసులో వ్యక్తి రిమాండ్

- నిర్మానుష్య ప్రదేశంలో మహిళను హత్య చేసి పరారైన నిందితుడు
- కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీసు సిబ్బందికి రివార్డు
- బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీసీపీ కె.సురేష్‌కుమార్

జీడిమెట్ల, మార్చి 28 : డబ్బు ఆశ చూపి మహిళతో కోరిక తీర్చుకున్నాడు. అనంతరం రాక్షసుడిలా పిడి గుద్దులతో అంతమొందించాడు. ఈ నెల 26న సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం షాపూర్నగర్‌లోని బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ కె.సురేష్‌కుమార్, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, బాలానగర్ ఏసీపీ హన్మంత్‌రావు, సనత్నగర్ సీఐ శ్రీనివాసులు వివరాలను వెల్లడించారు. జనగామ జిల్లా బచ్చనపేటకు చెందిన కొమ్మరాజు కనకరాజు (34) నగరానికి వలస వచ్చాడు. చోరీలకు పాల్పడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 26న కనకరాజు ఎర్రగడ్డలో మద్యం సేవించాడు. అక్కడే ఉన్న మహిళ (56)ను డబ్బు ఇస్తానని తీసుకెళ్లాడు. ఇద్దరూ అక్కడే మద్యం తాగారు. అనంతరం మహిళను ఎర్రగడ్డలోని రోడ్డు పక్కన నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి కోరిక తీర్చుకున్నాడు. మద్యం మత్తులో మహిళ ముఖం, చాతిపై విచక్షణా రహితంగా పిడి గుద్దులు గుద్దాడు. మత్తులో సదరు మహిళ అక్కడే మృతి చెందింది. కనకరాజు అక్కడ నుంచి పారిపోయాడు. స్థానికంగా ఉన్న షేక్ నయీం అదే రోజు రాత్రి 11 గంటలకు మహిళ మృతదేహాన్ని చూసి 100కు సమాచారం అందించారు. కేసు విచారణలో భాగంగా నిందితుడు కనకరాజును గుర్తించి శుక్రవారం బాలానగర్‌లో అరెస్టు చేసి విచారించగా హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. సనత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ బి.రాధకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ డి.శ్రీనివాసులు, కానిస్టేబుల్ బాలకృష్ణకు రివార్డులు అందజేశారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

జగద్గిరిగుట్ట మార్చి 28: గాజుల రామారం, కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్లో నిర్మిస్తున్న అక్రమ భవనాలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నేతలు కోరారు. శుక్రవారం ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహను కలిసి వినతిపత్రం ఇచ్చారు. రోడ్లు, గల్లీలను ఆక్రమిస్తూ నాలుగైదు అంతస్తులు మేర నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేశారు. కిందిస్థాయి సిబ్బంది దళారులు ఏకమై నిర్మాణదారుల నుంచి భారీగా డబ్బు వసూలు చేస్తున్నారని వివరించారు. ఫిర్యాదుతో సంబంధం లేకుండా ఆయా ప్రాంతాల్లో పరిశీలన చేపట్టి నోటీసులు, చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యపై జోనల్ స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి హరినాథరావు, బాబు, శ్రీనివాస్, ప్రభాకర్ ఇమామ్ పాల్గొన్నారు.

ఉచిత రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న మహిళలు

కుత్బుల్లాపూర్, మార్చి 28: కొంపల్లి మున్సిపాలిటీ 12వ వార్డు ఎన్సిఎల్ నార్త్ కాలనీలో గ్రానుల్స్ ఇండియా, ఏఐజీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మొబైల్ ఉమెన్స్ రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్లో శుక్రవారం మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వైద్యులు చిగురుపాటి ప్రజ్ఞ మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలని ప్రతి యేటా మహిళలు బ్రెస్ట్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రారంభంలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే రొమ్ము తొలగించాల్సిన అవసరం ఉండదన్నారు. మహిళా మోర్చా నాయకురాలు పొత్తూరి మాధురి మాట్లాడుతూ ఉచిత క్యాన్సర్ పరీక్షలతో పేదలకు ఖర్చుతగ్గుతుందన్నారు. నిర్వాహకులకు డాక్టర్ల బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరకాలనీ, ఎన్సీఎల్ నార్త్‌కాలనీ మహిళలు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ స్టేషన్ నుంచి గణపతి సచ్చిదానంద ఆశ్రమానికి బస్ సర్వీస్

జీడిమెట్ల, మార్చి 28: సికింద్రాబాద్ స్టేషన్ నుంచి దుండిగల్‌లో గల గణపతి సచ్చిదానంద ఆశ్రమానికి ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 7వ తేదీ వరకు సర్వీసు కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆశ్రమానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు, ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మూసాపేట, మార్చి 28: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూకట్‌పల్లి పరిధి ఖైతలాపూర్‌లోని ఉజ్వల లిక్కర్ మార్ట్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి వయసు సుమారు 45 ఏండ్ల వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉన్నాడని స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్స్ చేరుకొని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుని గురించి విచారించగా అదే ఏరియాలో భిక్షాటన చేసుకుంటూ సీసాలు, డబ్బాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తాడని తెలిసింది. మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించి భద్రపరిచారు. బంధువులు ఎవరైనా ఉంటే కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్

బాలానగర్, మార్చి 28: రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ఎల్బీఎస్ నగర్ లో వేస్తున్న సీసీ రోడ్డు పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సీసీ పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులు పూర్తి అయితే ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ రాధాకృష్ణ స్థానిక నాయకులు కే రాములు, శివ శంకర్ గౌడ్, శంకర్, బట్టు శీను, శ్రీనివాస్, గిరి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గోవర్ధన్‌రెడ్డి హ్యాట్రిక్

కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కమిటీ సభ్యులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 28: కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పి.గోవర్ధన్‌రెడ్డి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించారు. కూకట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గోవర్ధన్‌రెడ్డి సమీప ప్రత్యర్థి శ్రీనివాస్‌రెడ్డిపై 96 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా కె.భీమయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎ.సుదర్శన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎస్.హర్షవర్ధన్‌రెడ్డి, కోశాధికారిగా సైపుల్ల షరీఫ్, లైబ్రరీ సెక్రటరీగా ఎం.లావణ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా కె.సురేష్, మహిళా సెక్రటరీగా బీవీఎన్ఎల్ లత, కమిటీ సభ్యులుగా జె.అఖిలరావు, తన్నీరు శ్రీకాంత్, బి.అర్చనగౌడ్, జె.భానుప్రసాద్, జె.కళ్యాణి, ఎం.పద్మావతి, యు.రామకృష్ణ విజయం సాధించారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందిని సన్మానిస్తున్న కమాండెంట్ రామకృష్ణ

కొండాపూర్, మార్చి 28: కొండాపూర్ 8వ పోలీస్ బెటాలియన్‌లో సేవలందిస్తూ ఉద్యోగ విరమణ పొందిన పలువురు సిబ్బందిని శుక్రవారం బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు అందించేందుకు బెటాలియన్ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు రాంబాబు, నాగభూషణం, జగదీశ్వర్ బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్లకు వర్క్‌షాప్

కుత్బుల్లాపూర్, మార్చి 28: చింతల్, జీడిమెట్ల, సుచిత్ర, కొంపల్లి అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నికాన్ ఇండియా ఫిలిం మేకింగ్ వారి ద్వారా సర్వనా కుమార్ ఫ్యాకల్టీ మెంటర్‌గా ఫోటో గ్రాఫర్లకు ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. నికాన్ అప్డేట్ కెమెరాస్, లెన్సెస్ నూతన ఒరవడిని వివరించారు. కార్యక్రమంలో కొంపల్లి అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి స్వామి, చింతల్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్ర శేఖర్, శేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్, జీడిమెట్ల అసోసియేషన్ ప్రతినిధులు విజయ్‌కుమార్, శ్రీకాంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులతో శాంతి సామరస్యం

బాలానగర్, మార్చి 28: రంజాన్ ఇఫ్తార్ విందులతో శాంతి సామరస్యం లభిస్తుందని బాలనగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని వినాయక నగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన దావత్ ఏ ఇఫ్తార్‌కు కార్పొరేటర్లు నరసింహయాదవ్, సతీష్‌గౌడ్, శ్రీనివాసరావు, మైనార్టీ నేత గౌసుద్దీన్ హాజరయ్యారు.

ముగిసిన శిక్షణ శిబిరం

జీడిమెట్ల, మార్చి 28: మానవ అక్రమ రవాణా నిర్మూలించడం అందరి బాధ్యత అని ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బల రామకృష్ణ అన్నారు. శుక్రవారం సుభాష్నగర్ డివిజన్ పరిధి సూరారంకాలనీ లూయిస్ బ్రెయిలీ భవనంలో రెండో రోజుల శిక్షణ ముగిసింది. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య అని అన్నారు. శిక్షణ అనంతరం మానవ అక్రమ రవాణా పై వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల ప్రతినిధులు సీనియర్ కోఆర్డినేటర్ సురేష్ కుమార్, అంబర్ సింగ్, మిథాలీ రాజ్, కుత్బుల్లాపూర్ నుండి సూపర్వైజర్ లు సుజాత, శ్రీదేవి, స్పందన, సుభలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

చెరువుల సుందరీకరణకు పటిష్ట చర్యలు

కాకతీయ హిల్స్‌లోని అలంగిర్ మసీదు వద్ద అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి పర్యవేక్షిస్తున్న జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

మియాపూర్, మార్చి 28: చెరువుల సుందరీకరణకు పటిష్ట చర్యలు చేపడతామని షేర్ లింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ కుంట పెద్ద కుడి రామసముద్రం చెరువులో పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, అధికారులు మలీగ్‌వాడ్ సంస్థ ప్రతినిధులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. జెడ్సీ మాట్లాడుతూ సుందరీకరణకు చర్యలు ప్రారంభించామని, విలువైన చెరువు స్థలాల పరిరక్షణతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పి అందుబాటులోకి తెస్తామన్నారు. చెరువుల బాగు కోసం మల్లిగా వాడ్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. ఆనంద్ మల్లిగవాడ్, ఏసీపీ నాగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగ ఏర్పాట్లు..

మాదాపూర్: రంజాన్ పురస్కరించుకొని మసీదుల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వసతులను కల్పిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మాదాపూర్ డివిజన్ కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారులు, మసీదు ట్రస్ట్ సభ్యులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రార్థనలు, వేడుకల నిర్వహణకు ఎటువంటి సమస్యలు లేకుండా సౌకర్యాలను కల్పిస్తామని ఆయన అన్నారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. కాకతీయ హిల్స్ రోడ్ న. 11 నుంచి శ్రావణి హాస్పిటల్ గుట్టల బేగంపేట్ వరకు అనుసంధాన రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని, నాణ్యతతో సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. అధికారులు పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని చెప్పారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి,ఏసీపీ నాగిరెడ్డి, డీఈ శ్రీదేవి, వైద్యాధికారి డాక్టర్ రవి, ఏఈ ప్రశాంత్, ఈద్గా కమిటీ ప్రతినిధులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ శ్రేయస్కరం

బాలానగర్, మార్చి 28: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం శ్రేయస్కరం అని బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేష్ అన్నారు. శుక్రవారం బాలానగర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలోని ఐడీపీఎల్‌కాలనీ ఎదురుగా ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల ఉపయోగాలను వివరించారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి భద్రత పొందాలని సూచించారు. కార్యక్రమంలో ముందుగా వాహనదారులకు నీటి బాటిల్స్, చాక్లెట్లు అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై భానుప్రసాద్, సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాంకేతిక ఉత్సవం

దుండిగల్, మార్చి 28: దుండిగల్ ఎంఎల్ఆర్ఐటీఎం అండ్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం సాంకేతిక అభివృద్ధిలో భాగంగా నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ నిర్వహించారు. వేలారస్ 2కె, 25 పేరుతో జరిగిన ఫెస్ట్‌లో వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. సాంకేతికపరమైన ఆవిష్కరణలు ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డిముఖ్యఅతిథిగా హాజరుకాగా కళాశాల డైరెక్టర్ డా.పి శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.మురళి ప్రసాద్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.అర్జుబ్ మాలిక్, డా.అమర్నాథ్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొననారు.

PUBLIC NOTICE

The General Public is here by informed that my client is intending to purchase the below mentioned Schedule Property from its owner i.e., M/s. GEETA INFRATECH PRIVATE LIMITED [PAN: AAOCS3912N), having Registered address at 83, Nuthan Cloth Market, Outside Raipur Gate, Raipur, Ahmedabad, Gujarat, India-380 002, Represented by its Director Mrs. Manisha Sunil Kumar Ranasaria, W/o. Sunil Kumar Murlidhar Ranasaria.

If anybody is having any objection claim, interest, dispute for the above intended sale transaction, He / She / They may contact the undersigned with the documentary proof substantiating his / her / their objections / claims / details of disputes within 10 days from the date of this publication, failing which my client will proceed to complete the sale transaction with the above owner as if there are no third-party claims / objections / disputes in respect of the Schedule Property and thereafter no claims / objections / disputes will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Apartment No. 2200, on the 22nd Floor, Beverly Hills building consisting inter alia of 4 Bed Rooms, One living Room, One Kitchen (Including Servant's Quarter admeasu